## 'వనజీవి రామయ్య అందరికీ సుపరిచితుడే'



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జయంత్‌రావు, దయానంద్

చంపాపేట, ఏప్రిల్ 13: దేశంలోనే మొట్టమొదట ఒక్క కోటికి పైగా మొక్కలు నాటిన కుమ్మర దర్పల్లి రామయ్య (అలియాస్) వనజీవి రామయ్య ప్రకృతి హరితహారం బ్రాండ్ అంబాసిడర్ దేశ ప్రజలందరికీ సుపరిచితుడేనని కుమ్మర సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నడి కూడా జయంత్ రావు, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్‌గిరి దయానంద్ అన్నారు. కర్మన్ ఘాట్ గాయత్రి నగర్ చౌరస్తాలోని ఓ హాల్లో ఆదివారం నిర్వహించిన కుమ్మర సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ... వనజీవి రామయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆ మహానుభావుడు తలపెట్టిన పర్యావరణ పరిరక్షణ జీవ వైవిధ్యంలో ప్రకృతిని సజీవంగా ఉంచుటకు తన జీవితకాలం మొక్కలు నాటి ధన్యజీవి అయ్యారని వారు గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అతని సేవలను గుర్తించి వనజీవి రామయ్య స్మృతి వనం నిర్మించాలని కోరారు. అంతేకాకుండా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ట్రైబల్ యూనివర్సిటీకి వనజీవి రామయ్య పేరును ప్రకటించాలని ప్రభుత్వాలను కోరారు. వనజీవి రామయ్య కుటుంబానికి ఇంటి స్థలం కేటాయించి, ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి జిల్లెల శంకరయ్య, ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య, సంఘం నాయకులు బాలరాజ్, మల్కాజ్‌గిరి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి



సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులు

ఆర్కేపురం, ఏప్రిల్ 13: విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని మోటివేషనల్ స్పీకర్ హేమ తాకూర్ అన్నారు. సరూర్‌నగర్ డివిజన్ శ్రీ త్రివేణి ప్రైమరీ గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో పిల్లలకు మంచి, చెడులను గుర్తించే నైపుణ్యాలను తెలిపే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులను సెల్ ఫోన్స్, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండే విధంగా చూడాలని సూచించారు. చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసిస్తే జీవితంలో తిరుగు ఉండదన్నారు. పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేసే ప్రణాళికలో భాగంగా తమ పాఠశాల అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులకు పట్టాలను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సునీల్, ప్రిన్సిపాల్ యోగేశ్వరి ఉన్నారు.

# అమ్మ దయ ప్రజలపై ఉండాలి

**పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జైపాల్ యాదవ్

కందుకూరు, ఏప్రిల్ 13. ప్రజలపై అమ్మదయ ఉండాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సార్లరావులపల్లి గ్రామంలో స్వయంభూ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ , ధ్వజ స్థంభం ప్రతిష్ఠ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జైపాల్ యాదవ్, గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజిని సాయి చందుతో కలిసి ఆమె పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమెకు పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ రజిత ప్రవీణ్ నాయక్, మాజీ సర్పంచ్ గోవర్ధన్ నాయక్, కుటుంబ సభ్యులు ఆమెను శాలువాలతో సన్మానించారు. ఆలయ ప్రాంగణం అంతా పరిశీలించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరారు. రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలను అన్ని విధాల ఆదుకోవాలని అమ్మను కోరుకున్నట్లు వివరించారు. గిరిజలను మాజీ సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకున్నట్లు వివరించారు. ప్రజలు ఆయురారోగ్యంగాలతో ఉండాలని పేర్కొన్నారు. ఆమె వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ రజిత ప్రవీణ్ నాయక్, గోవర్ధన్ నాయక్, బాలు నాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్ రెడ్డి, పార్టీ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి, సీనియర్ నాయకులు సామ మహేందర్ రెడ్డి, చంద్రశేఖర్, డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు తాల్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, మాజీ సర్పంచ్ గణేష్ ముదిరాజ్, పెద్ద నరసింహ, కొండారెడ్డి, బర్కం వెంకటేష్, రవీందర్, ప్రశాంత్‌చారి, వెంకట్‌రెడ్డి, గుయ్యాని సామయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, కొండల్ రెడ్డి ,సురేష్, భక్తులు పాల్గొన్నారు. అనంతరం లేమూరులో జరిగిన దేవాలయ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు.

### రజతోత్సవ సభను

# విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ఏప్రిల్ 13 : ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గోల్నాక డివిజన్ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ పార్టీ సన్నాహక సమావేశం ఆదివారం సాయంత్రం స్థానిక ధ్రువ ఎలైట్ హోటల్‌లో డివిజన్ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భూపతి లక్ష్మణ్‌ల అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్‌లోని ప్రతి బస్తీ, గల్లీ నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో మీటింగ్‌కు రావాలన్నారు. మొదట పార్టీ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించుకొని తర్వాత గల్లీలు, ఇండ్లపై జెండాను ఎగురవేయాలని సూచించారు. సమావేశానికి వచ్చే వారికోసం ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ఆ రోజు డివిజన్ మొత్తం గులాబీమయం కావాలని, ప్రతి కార్యకర్త గులాబీ షర్టు ధరించి రావాలని చెప్పా రు. గోల్నాకతో పాటు అన్ని డివిజన్ల నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి రజతోత్సవ బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రెడపాక రాజు, సురేశ్‌గౌడ్, రామాగౌడ్, యూసుఫొద్దీన్, ఆర్కెబాబు, రాజు, గోపాల్‌రెడ్డి, లింగంయాదవ్, అంజయ్యచారి, లక్ష్మన్‌గౌడ్, నర్సింగ్ యాదవ్, కె. సత్యనారాయణ, లక్ష్మీపతి, స్వామిగౌడ్, ప్రభాకర్, పల్లవి, స్వరూప, ఉమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై వక్ఫ్ బిల్లుతో బీజేపీ దాడి

ఆర్కే పురం, ఏప్రిల్ 13 : పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం తెలిపిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే వెనక్కు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా మైనార్టీ నాయకుడు ఎస్ . కె. మహమ్మద్ డిమాండ్ చేశారు. ట్యాంక్ బండ్ వద్ద చేపట్టిన వక్ఫ్ బచావో బహిరంగ సభకు షేక్ అక్బర్ ఆదేశాల మేరకు ఎస్కే మహమ్మద్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలుపుతూ ట్యాంక్ బండ్‌కు ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగంపై వక్ఫ్ బిల్లుతో బీజేపీ దాడి చేసిందని ఆరోపించారు. బీజేపీ మతోన్మాద మతపరమైన విభజన ఎజెండాను తీసుకొచ్చిందన్నారు. ఈ సమస్య కేవలం వక్ఫ్ బోర్డు పనితీరు గురించి అయితే సమాజంలోని ముస్లింలను సంప్రదించి సంస్కరణ ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి ఫయాజ్, కరీం, రఫిక్, హైమద్, నజీర్, హైమద్, అప్సర్, ఇస్మాయిల్, జహీర్, కరీం, రజాక్, తదితరులు ఉన్నారు.



ట్యాంక్ బండ్ వద్ద చేపట్టిన నిరసనకు తరలి వెళ్తున్న ఎస్కే మహమ్మద్, మైనార్టీ నాయకులు

## వైభవంగా మూడు జంటల ఆదర్శ వివాహాలు



ఆదర్శ వివాహంలో పాల్గొన్న నాగమల్ల అనిల్ కుమార్, తదితరులు

సైదాబాద్, ఏప్రిల్ 13: అనాథ, దివ్యాంగ మూడు జంటల ఆదర్శ వివాహాలు రూపాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆదివారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని గడ్డి అన్నారం శ్రీనివాస కమ్యూనిటీ హాల్లో లక్ష్మితో సంజయ్‌కుమార్‌కు, సంతోషతో జానయ్యకు, వైష్ణవితో రాహుల్ కుమార్ వివాహాన్ని హిందూ సాంప్రదాయ పద్ధతిలో పురోహితులు, వేద మంత్రాలతో అత్యంత వైభవంగా ముచ్చటగా ఒకే వేదికపై ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాగమల్ల అనిల్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, దాతల సహకారంతో నేటితో 12పెండ్లిలను చేశామని, అదే విధంగా పేద, దివ్యాంగులకు, అనాథలు పెండ్లి లు చేసుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారు తమని సంప్రదిస్తే తామే దగ్గరుండి వారి వివాహాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిగిని ఫర్నిచర్స్ అధినేత జగిని శ్రీనివాస్, యడవల్లి బాలరాజ్, రామ్ సేవ సమితి ట్రస్ట్ అధ్యక్షుడు కుంచం నర్సింహా రావు, కొండ సురేష్, నీలా వెంకటేష్, డి. వి. రావు, శ్రీరాములు, పొగాకు వినోద్, మాడ్గూరి లక్ష్మణ్, వధువరుల బంధుమిత్రులు, తదితరులు హాజరై నూతన జంటలను ఆశీర్వదించారు.

## అంబేద్కర్ జయంతికి ముస్తాబు



బడంగ్ పేట్ లో అంబేద్కర్ విగ్రహాలను ముస్తాబు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

బడంగ్‌పేట్, ఏప్రిల్ 13: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలను మున్సిపల్ సిబ్బంది ముస్తాబు చేస్తున్నారు. విగ్రహాల దగ్గర ఉన్న పిచ్చి మొక్కలను, చెత్త కాగితాలను తొలగిస్తున్నారు. విగ్రహాలను నీటితో కడిగి పూలతో అలంకరించనున్నారు. మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా డెకరేషన్లు చేస్తున్నారు. టెంట్లు, నీటి సౌకర్యం, మైకులు, పూలతో అలంకరించి తీర్చి దిద్దుతున్నట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి, తదితరులు తెలిపారు.

## నేడు అల్వాల్‌లో అంబేద్కర్ జయంతి

**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 13:** అల్వాల్( వెంకటపురం)లో సోమవారం డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.00 గంటలకు నిర్వహించే ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు విచ్చేస్తున్నారని, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు.

## ఆకట్టుకున్న భరత నాట్య ప్రదర్శన




శిల్పా రామంలో చిన్నారుల భరత నాట్య నృత్య భంగిమ.

**రామంతాపూర్ ఏప్రిల్ 13**: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నాదరమణీయం కళావాన్యా వేణువు మరియు భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీ శేషం రమణ శిష్య బృందం ఫ్లూట్‌కచేరి లో గణేశా పంచరత్న, దశావతార అష్టపది, నామరామాయణం, గోవిందాష్టకం, భజగోవిందం తదితర అంశాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాకారులు రవికుమార్, కీర్తన, స్వాతి, కృష్ణ, నరేష్, కిషోర్,లాస్యప్రియ, విశాల్, ప్రియాహాసిని , కూంరి సృజన వలివేటి కుమారి, శ్రీ కీర్తి, వలివేటి శిష్య బృందం తో పుష్పాంజలి, నృత్తనాలి, వినాయక కౌతం, బాలకనకమయ చేలా, భో శంభో, అభంగ్ కీర్తనలను ఆలపించారు.

## కుషాయిగూడలో స్వచ్ఛ భారత్

**చర్లపల్లి,ఏప్రిల్ 13**:చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, ఆరుంధతీ కాలనీలో కాలనీవాసులు, పలు పార్టీల నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టి ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల్లో ఉన్న చెత్తను తొలగించారు. అనంతరం కుషాయిగూడ మార్కెట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్, నాయకులు యాదయ్య, రాజు, శ్రీకాంత్, సురేశ్, కిరణ్, వెంకటేశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**బోడుప్పల్, ఏప్రిల్ 13:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని సూరజ్‌నగర్ కమాన్ కూడలి వద్ద బోడుప్పల్ బీఆర్ఎస్ 15వ డివిజన్ ఇన్‌చారిజ చిగురు రేణుక రవికుమార్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నగర బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి హాజరై ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. అదేవిధంగా బొల్లి కూడా చౌరస్తా అమ్మసాని వెంకటరెడ్డి నగర్ చౌరస్తాలో చలివేంద్ర కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, చక్రపాణి గౌడ్, కృష్ణ గౌడ్, ఆంజనేయులు, అంజయ్య, వీఎస్ ఎన్ చారి, పాపాజీ రావు, ఆరోగ్య మేరీపాల్గొన్నారు.

## కాప్రా చెరువు వద్ద 'ఆర్ఆర్ఆర్'కు విశేష స్పందన



కాప్రా చెరువు వద్ద మాట్లాడుతున్న లేక్ రివైవల్ గ్రూప్ ప్రతినిధులు

**కాప్రా, ఏప్రిల్ 13:** కాప్రా చెరువు వద్ద ఆదివారం నిర్వహించిన ''రన్ రిస్టోర్ రివైవ్' ( ఆర్ఆర్ఆర్) కార్యక్రమానికి ప్రజలనుంచి విశేష స్పందన లభించింది. చెరువు వద్ద చెత్తాచెదారాన్ని, అపరిశుభ్రతను తొలగించి, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయాలని, తమ వంతుగా చెరువును పరిరక్షించాలనే సదాశ యంతో ఈసీఐఎల్ రన్నర్స్ బృందం, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యుటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (నైపర్) విద్యార్థులు, కాప్రా చెరువు పరిరక్షణ సమితి (కాప్రా లేక్ రివైవల్ (గ్రూప్) ప్రతినిధులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చెరువు వద్ద, పరిసర ప్రాం తాల్లో చెత్తను సంచుల్లో సేకరించి అక్కడ నుంచి తరలించారు. కాప్రా చెరువును కాపాడి, ఈ ప్రాంతంలో పర్యావరణాన్ని పరిరక్షిం చేందుకు, అందరూ బాధ్యతగా ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని కాప్రా చెరువు పరిరక్షణ సమితి (కాప్రా లేక్ రివైవల్ (గ్రూప్) ప్రతినిధులు ఈసీఐఎల్ రన్నర్స్‌కు, నైపర్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాప్రా లేక్ రివైవల్ గ్రూప్ ప్రతినిధి మనోజ్ఞా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డి ని కలిసిన బీఆర్ఎస్ నేతలు



**మేడ్చల్, ఏప్రిల్ 13:** మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ నేతలు కలిశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు భాగ్యరెడ్డి, సుదర్శన్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, రాజ మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



కాప్రా ఈశ్వరిపురి కాలనీలో పక్షి గూళ్ళు ఉచితంగా పంపిణీ చేస్తున్న కృష్ణంరాజు.

**కాప్రా,ఏప్రిల్ 13:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకంతో పాటు, పక్షి సంపదను పరిరక్షించే కార్యక్రమాలను చేపట్టేందుకు ఔత్సాహికులు ముందుకు రావాలని పర్యావరణవేత్త నంబూరి కృష్ణం రాజు సూచించారు. ఆదివారం ఈశ్వరిపురి కాలనీ హైటెన్షన్ రోడ్డులోని ఆయన నివాసం వద్ద పక్షి గూళ్ళు, పక్షుల దాన, నీళ్ల తొట్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు.ప్రతి ఆదివారం తన నివాసం వద్ద పక్షి గూళ్లను, నీళ్ల తొట్టెలను, దానాను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

## 'శ్రీనిధి' ఎదుట ఏఐవైఎఫ్ ఆందోళన



శ్రీనిధి కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న ఏఐవైఎఫ్ విద్యార్థి నాయకులు

**పోచారం,ఏప్రిల్13:** విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేసి స్కాలర్‌షిప్ టెస్టు నిర్వహించడం అన్యాయమని పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల ముందు ఆదివారం ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు ధర్మేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఏఐసీటీఈ నిబంధనలకు విరుద్ధంగా శ్రీనిధి యాజమాన్యం విద్యార్థుల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి టెస్టులు నిర్వహించడం అన్యాయమన్నారు. ఇంజినీరింగ్ కోర్సులకు అక్రమంగా లక్షల రూపాయలు తీసుకుంటున్న శ్రీనిధిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూ.20కోట్ల స్కాలర్‌షిప్ టెస్టు అంటూ శ్రీనిధి యూనివర్సిటీ సెట్ నిర్వహిస్తుందని గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్, సల్మాన్ బేగ్,టి.సత్యప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై దృష్టి సారించాలి



లాల్‌గడి మలక్‌పేటలో అంబేద్కర్-బాబుజగ్జీవన్ రామ్ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ చీదు శ్రీనివాస్‌రెడ్డి.

శామీర్‌పేట, ఏప్రిల్ 13 : యువత క్రీడలపై దృష్టి సారించాల్సి న అవసరం ఉందని లాల్‌గడి మలక్‌పేట మాజీ సర్పంచ్ చీదు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మలక్‌పేటలో అంబేద్కర్-బాబు జగ్జీవన్‌రామ్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు బాబు,నర్సింహ, కృష్ణ, నాయకులు తుంకి మల్లేశ్, జంగయ్య, అర్జున్, వెంకటేశ్, గణేష్, భాస్కర్, రమేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

### వరంగల్ సభను

## విజయవంతం చేయాలి



కే చంద్రశేఖర్‌రెడ్డి

మెహిదీపట్నం, ఏప్రిల్ 13: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన జరగనున్న రజతోత్సవ మహాసభను విజయవం తం చేయడానికి కార్వాన్ నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పార్టీ సీనియర్ నాయకుడు, అడ్ హక్ కమిటీ సభ్యుడు కే. చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం అయన లంగర్ హౌస్‌లో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం, ప్రజల సంక్షే మం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేసిందన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి అందించారని అన్నారు. వరంగల్‌లో జరగనున్న రజతోత్సవ మహాసభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**మేడ్చల్ రూరల్ ఏప్రిల్ 11:** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలోని సాయి గీత ఆశ్రమంలో ఆదివారం రష్ దవాఖాన సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు వెయ్యి మంది కి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ శ్రీనివాస్, ఆస్పత్రి వైద్యులు నవీన్ రెడ్డి, రాజేశ్, క్రాంతి రెడ్డి, రవి పాల్గొన్నారు.



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు



తిప్పరి రాజబాబును సన్మానిస్తున్న సంఘం నేతలు

## నూతన నియామకం

**రామంతాపూర్,ఏప్రిల్ 13**: బీసీ సంఘాలు నాచారం జేఏసీ కన్వీనర్‌గా తిప్పిరి రాజబాబును నియమిస్తూ ఆ సంఘం సలహాదారు నల్ల రాధాకృష్ణ నియామకపత్రం ఆయనకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో బీసీ సంఘం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తనను నియమించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.